## 'బలగం' సినిమా మొగిలయ్యకు మళ్లీ తీవ్ర అస్వస్థత

హైదరాబాద్,జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'బలగం'. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్ష'ను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అంద రినీ ఏడిపించిన విష యం తెలిసిందే. బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించింది. అయితే బలగం మొగిలయ్య మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గత కొద్ది రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో పాటు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న మొగిలయ్య ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కి చికిత్స అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఇక మొగిలయ్య ప్రాణాలను కాపాడాలని, తమని ఆదుకోవాలని ఆయన భార్య కొమురమ్మ ప్రభుత్వాన్ని వేడుకనిస్తుంది.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఆయన ఆదుకుంటామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత బలం మొగిలయ్యను ఎవరూ పట్టించుకునే



# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :95 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 06-06-2024 | పేజీలు:4 వెల: 2.00


# కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్



హైదరాబాద్,జూన్5: తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సిఎం రేవంత్ రెడ్డికి బూస్ట్ లాంటివే. మూడు స్థానాలు ఉన్న పార్టీని 8కి చేర్చిన ఘనత రేవంత్‌దే. ఇపపుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఇక రేవంత్ రెడ్డికి తిరుగు లేనట్లే. అలాగే మున్ముందు ఆయన తీసుకోబోయే నిర్ణయాలు అతడి స్థాయిని మరింత పెంచగలవు. లోక్‌సబ ఫలితాలను బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయవర్గాలు అంచనాకు వేశాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా 8 సీట్లు సాధించడం గొప్ప విషయంగానే చూడాలి. దీంతో ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా మోడీ దూకుడు రాజకీయాలు ఇక పనిచేయవు. రాష్ట్రాలను ఇక్కట్లకు గురిచేసే చర్యలకు దిగకపోవచ్చు. చెరో ఎనిమిది సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, బీజేపీలు బిఆర్ఎస్‌ను ఉనికిలో లేకుండా చేశాయి. ఈ క్రమంలో ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కూడా జంప్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటాగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల మూడో స్థానంలో ఉంది. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే.. కాంగ్రెస్ కు మరో ఎమ్మెల్యే యాడ్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారికంగా అరవై ఐదు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన వారు అదనం. బీజేపీ కాంగ్రెస్ కన్నా ఒకటి , రెండు సీట్లలో ఎక్కువ సాధించి ఉన్నట్లయితే..ఆ పార్టీ నుంచి కాపాడుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు కేంద్రంలోనూ బీజేపీ బలహీన ప్రభుత్వమే ఏర్పడుతోంది. మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. అందుకే వారు తెలంగాణ ప్రభుత్వం జోలికి వచ్చే అవకాశం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు ఇదే పాట పాడుతూ వచ్చారు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరిమితంగా సీట్లు వస్తాయని.. బీజేపీకి ఎక్కువ వస్తాయని ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారు. అది లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో స్పష్టమయింది. అయితే తెలంగాణలో బీజేపీ .. ఎనిమిది సీట్లు సాధించింది కానీ... దేశంలో అంత ప్రోత్సాహకర ఫలితాలు లేవు. అందుకే బీజేపీ సంయమనం పాటించే అవకాశం ఉంది. అయితే బీజేపీ బలపడే ప్రయత్నాలు మాత్రం ఆపదు. బీఆర్ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోయింది. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్ఎస్ క్రమంగా బలహీనపడుతుంది. బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి బీజేపీ చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండదు. ఇకపోతే సొంత జిల్లా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో గట్టిగా పోరాడినా ఓడిపోవాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచినా పార్టీ ఓడిపోయింది. డీకే అరుణకు.. బీఆర్ఎస్ పార్టీ సహకరించడమే కారణం అని విశ్లేషిస్తున్నారు. అలాగే తన సిట్టింగ్ సీటు మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల భారీ మెజారిటీతో గెలిచారు.

# కేవలం 48 ఓట్లతో విజయం...షిండే వర్గం అభ్యర్థి రికార్డు

ముంబై,జూన్5: ఈ ఎన్నికల్లో కొందరు భారీ మెజారిటీతో విజయం సాధిస్తే.. మరికొందరు స్వల్ప మెజారిటీతో గ్టటెక్కారు. మహారాష్ట్రలో ఓ అభ్యర్థిని కేవలం 48 ఓట్ల తేడాతో విజయం వరించింది. మహారాష్ట్రలోని ముంబయి నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం నుంచి ఏక్‌నాథ్ శిండే వర్గం శివసేన పార్టీ నుంచి రవీంద్ర దత్తారామ్ వైకర్ పోటీ చేశారు. ఉద్ధవ్ థాక్రే శివసేన (యూబీటీ) నుంచి అన్మోల్ కీర్తికర్ నిలబడ్డారు. వీరి మధ్య ఆద్యంతం గెలుపు ఊగిసలాడింది. చివరకు 48 ఓట్ల తేడాతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన రవీంద్ర దత్తారామ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దత్తారామ్‌కు 4,52,644 ఓట్లు రాగా.. ప్రత్యర్థి అన్మోల్‌కు 4,52,596 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ నోటాకు 15,161 ఓట్లు పడటం గమనార్హం. ఆ తర్వాత కేరళలోని అత్తింగళ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్వొకేట్ అదూర్ ప్రకాశ్ తన సమీప ప్రత్యర్థిపై 684 ఓట్లతో నెగ్గారు.ప్రకాశ్‌కు 3,28,051 ఓట్లు రాగా.. 3,27,367 ఓట్లతో సీపీఎం అభ్యర్థి వీ జాయ్ రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ నోటాకు 9,791 ఓట్లు పోలయ్యాయి. ఒడిశాలోని జయపురంలో బీజేపీ అభ్యర్థి రబీంద్ర నారాయణ్ బెహరా (5,34,239 ఓట్లు).. తన సమీప బిజూ జనతాదళ్ అభ్యర్థి శర్మిష్ఠా సేథి (5,32,652)పై 1,587 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు 6,788 ఓట్లు పడ్డాయి. రాజస్థాన్‌లోని జైపూర్ రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చోప్రా



(6,16,262).. బీజేపీ అభ్యర్థి రాజేంద్ర సింగ్ (6,17,877 ఓట్లు) చేతిలో 1,615 ఓట్లతో ఓడిపోయారు. ఇక్కడ కూడా మెజార్టీ కంటే నోటాకే అత్యధికంగా 7,519 ఓట్లు పోలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి భోజ్‌రాజ్ నాగ్ (5,97,624).. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి బీరేశ్ ఠాకుర్ (5,95,740)పై 1,884 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు ఏకంగా 18,669 ఓట్లుపడ్డాయి.

# ఈసారి 30కి పైగా గెలిచిన మహిళా అభ్యర్థులు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో గతంలో కంటే ఈసారి తక్కువ మంది మహిళా అభ్యర్థులు (మహిళా అభ్యర్థులు) గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళలు పోటీ చేశారు. అయితే 2019లో 79 మంది మహిళా అభ్యర్థులు విజయం సాధించగా ఈసారి కేవలం 30 మందికి మాత్రమే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానం బీజేపీ అభ్యర్థిగా తొలిసారిగా పోటీ చేసిన నటి నుంచి రాజకీయ నాయకురాలుగా మారిన కంగనా రనౌత్, కాంగ్రెస్ నాయకుడు విక్రమాదిత్య సింగ్‌పై 74,755 ఓట్లతో గెలుపొందారు.కాగా, ఉత్తరప్రదేశ్‌లోని మధుర నుంచి సీనియర్ నటి, ప్రస్తుత బీజేపీ ఎంపీ హేమ మాలిని 5.1 లక్షల ఓట్లతో తన ప్రయోజనాలను నిలబెట్టుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ భార్య, మెయిన్‌పురి ప్రస్తుత ఎంపీ డింపుల్ యాదవ్ తన ప్రత్యర్థి బీజేపీకి చెందిన జయవీర్ సింగ్‌పై 2,21,639 ఓట్ల తేడాతో విజయం సాధించారు. సమాజ్‌వాదీ పార్టీ మఛ్లిషహర్‌కు చెందిన 25 ఏళ్ల ప్రియా సరోజ్, కైరానా స్థానానికి చెందిన 29 ఏళ్ల ఇక్రా చౌదరి విజయం సాధించిన మహిళలలో అతి పిన్న వయస్కులు.మరోవైపు బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిషా భారతి పాటలీపుత్ర నుంచి ప్రస్తుత ఎంపీ, కేంద్ర మంత్రి రామ్ కృపాల్ యాదవ్‌పై 85,174 ఓట్ల తేడాతో గెలుపొందారు. పశ్చిమ బెంగాల్ కృష్ణనగర్ స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ (టీడీలోని) అభ్యర్థి మహువా మోయిత్రా 56,705 ఓట్లతో గెలుపొందారు. డీఎంకే అభ్యర్థి కనిమొళి కరుణానిధి 5,40,729 ఓట్లు సాధించి తూత్తుక్కుడి కోసం నిలబెట్టుకున్నారు. హర్యానాలోని సిర్సా లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌కు చెందిన కుమారి సెల్జా 2.5 లక్షల ఓట్లతో గెలుపొందగా, బీజేపీ అగ్ర నాయకురాలు దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ ఢిల్లీ నియోజకవర్గంలో 78,370 ఓట్లతో విజయం సాధించారు.

## నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణేష్ గెలుపు

హైదరాబాద్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన

# చెల్లని మోడీ మ్యాజిక్..హిందీ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు




న్యూఢిల్లీ : సొంత బలంతో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ఆశించిన కమలదళానికి పరాభవం తప్పలేదు. నరేంద్ర మోడీ ప్రధాని పదవిని అధిష్టించాలంటే మిత్రపక్షాల మద్దతు తప్పనిసరైంది. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, ఎన్డీఏ కూటమి 400కు పైగా స్థానాలు సాధించి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంటుందని బీరాలు పలికిన కమలనాథులు ఖంగుతిన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 272ని కూడా బీజేపీ చేరుకోలేకపోయింది. గత ఎన్నికల్లో 353 స్థానాలు సాధించిన ఎన్డీయే కూటమి ఇప్పుడు 300 స్థానాలు గెలుచుకోవడమే కష్టమైపోయింది. మోడీ-షా ద్వయం ఇమేజ్ బీజేపీకి ఓట్ల వర్షం కురిపించలేకపోయింది. కీలక రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఆ పార్టీని అయోధ్య రామయ్య ఆదుకోలేదు. యూపీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానాలో కాషాయ పార్టీకి ప్రజలు కషాయం తాగించి చేదు అనుభవాన్ని రుచి చూపించారు. ఈ రాష్ట్రాల నుంచి గతంలో గెలుచుకున్న స్థానాల్లో సగం స్థానాలను కూడా ఆ పార్టీ ఈసారి దక్కించుకోలేదు. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ రాష్ట్రాలు బీజేపీ పరువు కాపాడాయి. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆదుకున్నాయి. రాజధాని ఢిల్లీలో బీజేపీ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయాలు లేకుంటే కేంద్రంలో ఇండియా బ్లాక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉండేది. కాంగ్రెస్‌తో ప్రధాన పోటీ ఉన్న చోట్ల బీజేపీ కొంతమేర నష్టపోయింది. గత పది సంవత్సరాల కాలంలో ఈ విధంగా కాంగ్రెస్ చేతిలో బీజేపీకి ఎదురు దెబ్బలు తగలడం ఇదే మొదటిసారి.ఉత్తరప్రదేశ్ ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలో రామమందిర నిర్మాణం తమకు కలిసొస్తుందని, రాష్ట్రంలో క్లీన్‌స్వీప్ చేస్తామని బీజేపీ నేతలు ఆశించారు. అయితే వారి కలలు కల్లలయ్యాయి. యోగి డబుల్ ఇంజిన్ మంత్రం పారలేదు. కమలదళం జోరుకు ఇండియా కూటమి కళ్లెం వేసింది. బీజేపీ కంటే సమాజ్‌వాదీ-కాంగ్రెస్ బ్లాక్‌కే ఎక్కువ స్థానాలు లభించాయి. రైతు నేత చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించడం ద్వారా రాష్ట్రీయ లోక్‌దళను ప్రతిపక్ష కూటమి నుంచి వేరుచేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, అప్నాదళ్ (సోనేలాల్), నిషాద్ పార్టీ వంటి చిన్నా చితకా పక్షాలతో జట్టు కట్టి గోదాలో దిగినా చతికిలపడాల్సి వచ్చింది. ఇప్పటి వరకూ బీజేపీకి అండగా నిలిచిన గుజ్జర్లు, రాజ్‌పుట్‌లు, బ్రాహ్మణులు ఈసారి దూరమయ్యారు. మరోవైపు ఆర్థిక పరిస్థితులు, రైతు కష్టాలు వంటి అంశాలను లేవనెత్తడం ద్వారా సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్ల మెప్పు పొందాయి. మందిర నిర్మాణం జరిగిన అయోధ్యలో (ఫైజాబాద్) కూడా బీజేపీ ఓటమి పాలైంది. బీజేపీ పాలనలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంస్థలను ఏ విధంగా నిర్వీర్యం చేసిందీ ప్రజలకు వివరించడంలో ప్రతిపక్షాలు విజయం సాధించాయి. కులగణన అంశం కూడా ఇండియా బ్లాక్‌కు కలిసొచ్చింది. రాయబరేలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాలుగు లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. కేరళలోని వయనాడ్ నుంచి కూడా ఆయన గెలుపొందారు. నెహ్రూ-గాంధీ కుటుంబానికి కంచుకోట అయిన అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పరాజయం పాలయ్యారు. 2019 ఎన్నికల్లో యూపీలో సమాజ్‌వాదీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసినప్పటికీ బీజేపీ 62 స్థానాలు గెలుచుకుంది. 2014లో అప్నాదళ్‌తో కలిసి పోటీ చేసి 73 స్థానాలు కైవసం చేసుకుంది. అయితే ఈసారి మాత్రం బాగా నష్టపోయింది. 2022 శాసనసభ ఎన్నికల్లో ప్రారంభమైన పతనం ఇప్పుడూ కొనసాగింది. ముస్లింలు, బీసీలు..ముఖ్యంగా యాదవులు ఇండియా బ్లాక్‌కే ఓటేశారు. బీఎస్పీకి ఓటేసే దళితులు కూడా ఈసారి ఇండియా బ్లాక్ పక్షాన నిలిచారు. 2014, 2019 ఎన్నికలతో పోలిస్తే వారణాసిలో ప్రధాని మోడీ మెజారిటీ సైతం తగ్గిపోయింది.తమిళనాడులో ఇండియా బ్లాక్ ఘన విజయాలు నమోదు చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పరాజయాన్ని చవిచూశారు. అన్నా డీఎంకే అడ్రస్ గల్లంతైంది. మహారాష్ట్రలోనూ బీజేపీ ఎత్తుగడలు పారలేదు. శివసేన, ఎన్సీపీ వంటి ప్రధాన పార్టీలను చీల్చి రాజకీయ లబ్ది పొందుదామని ఆశించిన ఆ పార్టీకి నిరాశ తప్పలేదు. ఏక్‌నాథ్ షిండే రూపంలో శివసేనను, అజిత్ పవార్ రూపంలో ఎన్సీపీని చీల్చి రాజకీయంగా లబ్ది పొందుదామని ఆశించినా ఫలితం లేకపోయింది. ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో ఏర్పడిన మహా వికాస్ అఘాడీ మంచి ఫలితాలు సాధించింది. పశ్చిమ బెంగాల్‌లోనూ ప్రతిపక్షాలదే పైచేయి అయింది. రాష్ట్రంలో పాగా వేయాలని బీజేపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. 2019లో ఆ పార్టీకి 18 స్థానాలు లభించగా ఈసారి సగానికి సగం తగ్గిపోయాయి. మరోవైపు అధికార తృణమూల్ కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది.

రాజస్థాన్‌లో కూడా కాషాయ పార్టీకి ఎదురు దెబ్బలు తగిలాయి. గతంలో ఉన్న స్థానాలను సైతం ఆ పార్టీ నిలుపుకోలేకపోయింది. అన్నదాతల ఆగ్రహం కారణంగా హర్యానా, పంజాబ్‌లోనూ పరాజయాలను మూటకట్టుకోవాల్సి వచ్చింది.ఒడిశాలో మాత్రం బీజేపీకి మంచి ఫలితాలు వచ్చాయి. ఆరు పర్యాయాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాలనూ బీజేపీయే గెలుచుకుంది. జార?ండ్‌లో బీజేపీ మంచి ఫలితాలే సాధించినప్పటికీ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి అర్జున్ ముండా పరాజయం పాలయ్యారు. జేఎంఎం నేత, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేయడంతో ఆగ్రహించిన గిరిజన ఓటర్లు ఇండియా బ్లాక్‌కు ఓటేశారు.గుజరాత్ నుండి దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి లోక్‌సభలో అడుగు పెట్టారు.

### మోడీకి నైతిక ఓటమే

ప్రజా తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నాం. రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించాం. మోడీకి, ప్రజలకు మధ్యనే ఈ పోరు అని మొదటి నుంచి చెబుతున్నాం. ఈ సారి ప్రజలు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదు.

# ఎన్డీఏ కూటమితోనే ఉన్నాం...చంద్రబాబు



న్యూఢిల్లీ,తాము ఎన్డీఏ కూటమితోనే ఉన్నామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. ఇండియా కూటమితో చేతులు కలిపే అవకాశం ఉందని, ఇప్పటికే కూటమి నేతలు బాబును సంప్రదించారన్న వార్తలకు చెక్ పెడుతూ చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. కూటమి ఘన విజయంపై ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మీడియా సహా రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి చంద్రబాబు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పారు. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలనే నినాదంతోనే పని చేశామన్నారు. ఎన్ని త్యాగాలు చేసైనా భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లామని అన్నారు. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. బేషజాలు లేకుండా ఎన్నికల్లో కూటమి నేతలు పని చేశారని తెలిపారు. కూటమిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని హామీ ఇచ్చారు.'నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో ఈ ఐదేళ్లు చూసిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం టీడీపీకి, 39.37 శాతం వైఎస్సాఆర్?సీపీకు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేస్తే ఇలాంటి గతే పడుతుంది. ఐదేళ్లు మా కార్యకర్తలు చాలామంది ఇబ్బందిపడ్డారు. కార్యకర్తలకు కంటినిండా నిద్ర కూడా పోని పరిస్థితి. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీలు శాశ్వతం. రాజకీయ పార్టీలు కూడా సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని' టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు.

# మహారాష్ట్రలో ఎన్డీఏకు షాక్..

మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడి ప్రజలు ఇండియా కూటమికే జై కొట్టారు. ముఖ్యంగా శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గాలకు ప్రజలు పట్టం కట్టారు. ఆ రాష్ట్రంలో శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలిన ఏక్‌నాథ్ శిందే, అజిత్ పవార్ వైపు కాకుండా ఉద్ధవ్‌ఠాక్రే, శరద్ పవార్‌వైపే ఓటర్లు మొగ్గు చూపారు. గత ఎన్నికల్లో 48 స్థానాలకు 41 చోట్ల ఎన్డీఏ కూటమి జయకేతనం ఎగురవేయగా.. ఈసారి అనుహ్యంగా బీజేపీ తడబడింది. గత రెండు ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి డబుల్ డిజిట్‌ను అందుకుంది. మహారాష్ట్రలో మొత్తం 48 ఎంపీ స్థానాలుండగా ఇండియా కూటమి 30 స్థానాల్లో, ఎన్డీఏ కూటమి 17 స్థానాల్లో గెలిచింది. ఒక జాబితాలో ఇతరులు సొంతం చేసుకున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ - 13, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం -



9, ఎన్సీపీ శరద్ పవార్ టీమ్ - 8 సీట్లలో విజయం సాధించారు. ఎన్డీఏ కూటమిలోని బీజేపీ 9, శివసేన-7 సీట్లు, ఎన్సీపీ-1 స్థానంలో గెలుపొందాయి.

## సంపాదకీయం

గురువారం 06-06-2024

# మోడీ నాయకత్వానికి సవాల్‌గా ఫలితాల తీరు !

దేశ సార్వత్రిక ఎన్నికల్లో వెలువడుతున్న ఫలితాలు పరిశీలిస్తే...మోడీకి కౌంట్‌డౌన్ మొదలయ్యిందనే చెప్పాలి. ఎన్‌డిఎ కూటమికి ఇండియా కూటిమి గట్టి పోటీని ఇచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలకు మించి ఇండియా కూటమి విజయం సాధించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎన్‌డిఎ కూటమి మొత్తం కలిస్తేనే బొటాబొటి మెజార్టీ సాధించేలా ఉంది. బిజెపి మ్యాజిక్ ఫిగర్ దాటడం లేదు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఎన్టీఎ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా.. అంటూ దేశంలో పెద్ద ఎత్తన అప్పుడే చర్చ మొదలయ్యింది. బిజెపిలో కూడా మోడీ నాయకత్వంపై ఇప్పటికీ తీవ్ర అసంతృప్తితో ఉన్నవారు కూడా ఈ చర్చను ఆహ్వానిస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ను కూడా పక్కన పెట్టి మోడీ పదేళ్లుగా రాజ్యం ఏలారు. అందువల్ల ఆర్‌ఎస్‌ఎస్ కూడా రంగంఓలకి దిగే అవకాశం లేకపోలేదు. నిజానికి పదేళ్ల యూపిఎ పాలనతో విసిగిపోయిన ప్రజలు బిజెపికి ఓటేసే సమయం లో మోడీ అనే నేత తెరపైకి వచ్చారు. అప్పుడు అద్వానీని నాయకుడిగా ప్రకటించినా బిజెపి గెలిచేది. అద్వానీకి అదృష్టం లేకపోవడంతో పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. 2014లో మోడీ విజయం సాధించాక, 2019లో మాత్రం తన ఛరిష్మాతో గట్టెక్కించారు. 2024లో 400 సీట్ల లక్ష్యంతో మోడీ ద్వయం తమకు తిరుగులేదన్న రీతిలో ముందుకు పోయింది. అయితే పరిస్థితులు అలాగే కనిపించాయి. బలమైన ప్రతిపక్షం లేదన్న వాదన కనిపించింది. కానీ ప్రజలు మోడీ ఏకపక్ష నియంతృత్వంపై విసిగెత్తి ఉన్నారని అర్థం అవుతోంది. ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ఇప్పుడు మెల్లగా ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కక పోయినా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో విజయంతో మోడీ ద్వయానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. నిజానికి చెప్పాలంటే సమస్యలపై మోడీ నాయకత్వం ఏనాడూ చర్చించలేదు. కేవలం ఆర్టికల్ 370 రద్దు, రామాలయం నిర్మాణం, సిసిఎ అమలు, ట్రిబుల్ తల్లాక్ రద్దు వంటివి హైలెట్ చేస్తూ ప్రచారం సాగించారు. నిజానికి ఇవి చేయాల్సిన పనులే అయినా పేదలకు కూడు పెట్టవని మోడీ ద్వయం గుర్తించ లేకపోయింది. ఇకపోతే రాహుల్‌ను కేసులో ఇరికించి అరెస్ట్ చేయించడం, ఇంటిని ఖాళీ చేయించడం, విపక్ష నేతలనే టార్గెట్ చేస్తూ కేసులు పెట్టి జైలుకు పంపించడం, ఇడి, ఐటి కేసులు అన్నీ కక్షసాధింపు ధోరణిలో సాగాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం కూడా ప్రజలకు నచ్చలేదనే చెప్పాలి. మహారాష్ట్రలో షిండేను ప్రోత్సహించి, శివసేనను దెబ్బతీయాలని చూశారు. ఇవన్నీ కూడా నిజానికి ఒరిజినల్ బిజెపి ఎజెండాలో లేవు. అందుకే ప్రజలు సమయం కోసం చూశారని అనిపిస్తోంది.ఇవన్నీ కూడా ప్రజల మదిలో మెదులుతూనే ఉన్నాయి. పదేళ్లలో ఫలితం కానరాలేదని గుర్తించారు. అందుకే ప్రజలు కూడా తమ సమస్యలపై ఆలోచన చేసి ఓటేశారని అనిపిస్తోంది. కాకపోతే కాంగ్రెస్ కూటమికి పూర్తి మెజార్టీ కల్పించ లేకపోయారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టి పోటీని ఇస్తోంది. ఎంతగా అంటే ఓ దశలో వారణాసిలో ప్రధాని మోదీ వెనుకంజలో ఉన్నారని వార్తలు వచ్చాయి. మోదీకి పోటీగా బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే మళ్లీ మోడీ ముందంజలోకి వచ్చారనుకోండి. గాంధీనగర్‌లో అమిత్ షా భారీ మెజార్టీతో గెలిస్తే... పోటీ చేసిన వయనాడ్, రాయబరేలీల్లో రాహుల్ విజయ దిశగా సాగారు. అమేథీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ వెనకబడ్డారు. యూపి, మహారాష్ట్రల్లో ఎన్‌డిఎ కూటమి ఆశించిన సీట్లు సాధించలేదు. ఇకపోతే ఫలితాల కారణంగా స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ ఒడిదుడుకులకు లోనవుతాయి. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్లు దెబ్బకు కుదేలయ్యాయి. సెన్సెక్స్ 1900 పాయింట్లు నష్టపోయి.. కొనసాగుతుండగా.. నిఫ్టీ 600 పాయింట్లు నష్టపోయాయి. యూపీలో లోక్ సభ ఫలితాలు సంచలనంగా మారుతున్నాయి. ఎస్పీ భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఎస్పీ.. బీజేపీ మధ్య గట్టి పోటీ కొనసాగుతోంది.. ఎన్డీఏ 290 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతుండగా.. ఇండియా కూటమి 220 సీట్లలో లీడ్ లో ఉన్నాయి. కోయంబత్తూరులో బీజేపీ అధ్యక్ష అభ్యర్థి వెనుకంజలో ఓటమి దిశగా ఉన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారాయి.. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బొటాబొటి స్థానాలు సాధించే దిశగా మాత్రమే దూసుకెళుతోంది. ప్రారంభ ట్రెండ్స్ నాటి నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మ్యాజిక్ ఫిగర్ మార్క్ ను దాటగా.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా గట్టి పోటీనిస్తోంది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. ఊహించని విధంగా అంచనాలను తారుమారు చేస్తూ.. కాంగ్రెస్ కూటమి కూడా ఎక్కువ సంఖ్యలో సీట్లలో ఆధిక్యంలో ఉండటంతో.. స్వతంత్ర అభ్యర్థులు.. పలు ప్రాంతీయ పార్టీలతో మాట్లాడుతున్నట్లు చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది.. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నితీష్ కుమార్, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ కింగ్ మేకర్లుగా మారుతారంటూ ఊహగానాలు వెలువడు తున్నాయి. జాతీయ మీడియా వర్గాలు కథనాలు వెలువరించాయి. 225 సీట్లకుపైగా ఇండియా కూటమి లీడ్ కొనసాగుతుండటంతో .. టీడీపీ, జేడీయూ, బీజేడీతో కాంగ్రెస్ చర్చలు జరుపుతుందంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నితీష్ కుమార్, చంద్రబాబుతో కాంగ్రెస్ చర్చించే అవకాశమందని విశ్వసనీయవర్గాలు చర్చించినట్లు ఊహగానాలు వెలువడతుండటం చర్చనీయాంశంగా మారింది. 400 సీట్లకు పైనే అనే నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కేవలం బొటాబొటి మెజారిటీకే పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అలా జరిగితే ఎన్డీఏ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా అన్న చర్చకూడా మొదలయ్యింది. సార్వత్రిక ఎన్నికల వేళ అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలు దేశవ్యాప్తంగా పలు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అయితే అవి ఏ మేర ఓటర్లను ప్రభావితం చేశాయనేది ఓట్ల లెక్కింపు వేళ సుస్పష్టమైంది. మొత్తంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్టీఎకు పూర్తి ఆధిక్యం వచ్చి...బిజెపికి సీట్లు తగ్గితే బిజెపిలో మోడీ నాయకత్వపై విశ్వాసం ఉంటుందా అన్నదే చర్చ. ఫలితాలు వెలువడితే తప్ప రాజకీయ చిత్రం స్పష్టం కాదు.

# మోడీకి సోషల్ మీడియా దెబ్బ!

హైదరాబాద్,ఎగ్జిట్ పోల్‌లో వచ్చిన ఫలితాలే ఎగ్జాక్ట్ పోల్‌లో వస్తాయని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవటంతో కుప్పకూలాయి.లక్షల కోట్ల సంపద ఒక్క రోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్టపోయారు. మోడీ 3.0 కి పూర్తిస్థాయి మెజారిటీ రా తగిన ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న స్టాక్ మార్కెట్లు భావించాయి. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్‌లు ధృవ్ రాఠి, రవిష్ కుమార్, తులసి చందు వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించారు. కేవలం ధృవ్ రాఠి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షించారంటే వారి ప్రభావం మనం అర్థం చేసుకోవచ్చు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అని ప్రపంచం మొత్తం ఎదురు చూసింది. 18వ లోక్‌సభకు జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 64.2 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని చరిత్ర సృష్టించారు. సుదీర్ఘంగా 81 రోజులు సాగిన ఈ ఎన్నికల ప్రక్రియ, మళ్లీ కమల వికాసమా లేక హస్తవాసియా అనే ఉత్కంఠ నేటితో తెరపడ్డది. ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు. భారత దేశ ప్రజలు చైతన్యస్ఫూర్తిని తమ ప్రజా తీర్పు ద్వారా రుజువు చేశారు.'అబ్ కి బార్ చార్ సవ్ పార్' అనే నినాదంతో మూడోసారి అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావాలనుకున్న ఎన్‌డిఎ కూటమికి ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. వారు ఊహించిన ఫలితాలు రాలేవు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ అమలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుదల వంటి అంశాలు బిజెపిపై నమ్మకం తగ్గేలా చేశాయి. కుల, మతాల పేరుతో ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కలలు కన్న కమలనాథుల కలలు కల్లలు అయ్యాయి, చార్ సవ్ పార్ లక్ష్యానికి దూరమైంది. అయోధ్య రాముణ్ణి ఎన్నికల్లో వాడుకొని లబ్ధి పొందాలని భావించినా కూడా ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేదు.ప్రతిపక్ష 'ఇండియా' కూటమి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ప్రజలను చైతన్యపరచడంలో కొంత వరకు సఫలం అయిందని చెప్పవచ్చు. మోడీ 3.0 మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారు అనే అంశం ప్రజల్లోకి బాగా వెళ్ళింది, బిజెపి ఓటు బ్యాంకుకి గండికొట్టింది. ఏ రాజకీయ పార్టీ దూద్ కా దుల కాదని గ్రహించిన ప్రజల దేశ భవిష్యత్తు కోసం చరిత్రాత్మక తీర్పు ఇవ్వడం ద్వారా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగినట్టుగా మనం భావించవచ్చు. ప్రతిపక్షానికి కావలసినంత బలాన్ని ఇచ్చా రు. విధానపర నిర్ణయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది.ఎగ్జిట్ పోల్‌లో వచ్చిన ఫలితాల్లో ఎగ్జాక్ట్ పోల్‌లో వస్తుందని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాక కుప్పకూలాయి.లక్షల కోట్ల సంపద ఒక్క రోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్టపోయారు. మోడీ 3.0 కి పూర్తిస్థాయి మెజారిటీ రా తగిన ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న స్టాక్ మార్కెట్లు భావించాయి. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్‌లు ధృవ్ రాఠి, రవిష్ కుమార్, తులసి చందు వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించారు. కేవలం ధృవ్ రాఠి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షించారంటే వారి ప్రభావం మనం అర్థం చేసుకోవచ్చు.ఉత్తర భారత దేశంలో గ్రామీణ ప్రాంతాల ప్రొజెక్టర్లు పెట్టి మరి ఈ వీడియోలను ప్రజలు వీక్షించారు. వీరి ద్వారా దాదాపుగా 20%-




25% ఓటర్లు ప్రభావితం అయ్యారని ఒక అంచనా. మరోవైపు ప్రపంచంలోనే అత్యధికంగా సోషల్ మీడియా వినియోగంలో ఉన్న బిజెపి పార్టీ తనకు అనుకూలమైన మీడియా ద్వారా అత్యధికంగా ప్రచారం చేసింది. కానీ బిజెపి అనుబంధ సోషల్ మీడియా వీక్షకులు ధృవరాఠి వంటి వారితో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉన్నారు.ఉత్తర భారత దేశంలో బిజెపి ప్రాభవం తగ్గుతూ ఉంటే దానికి భిన్నంగా దక్షిణ భారత దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కూటమికి ప్రజలు పట్టంకట్టారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమల వికాసం జరిగింది. ఆరు కింద జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొంత వరకు తగ్గింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తన పరిపాలనపై ఈ ఎన్నికలను రెఫరెండంగా చెప్పారు. ఈ ఫలితాలను బట్టి ఆరు నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత ఏర్పడిందని, ప్రజలు వారి పాలనపై 50% మాత్రమే సంతృప్తితో ఉన్నారని మనకు అవగతమవుతుంది.కాంగ్రెస్ పార్టీపై ఏర్పడిన వ్యతిరేకత, మోడీ మానియా, బిఆర్‌ఎస్ ఓటు బ్యాంక్‌లు బిజెపి వైపు టర్న్‌అవుట్ అయినట్టుగా ఎన్నికలఫలితాలను చూస్తే మనకు అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి తన ఓటు బ్యాంకుని పెంచుకోగలిగింది. ఈ ఆరు నెలల కాలంలో బిఆర్‌ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరగడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సఫలమైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలు విస్తృత స్థాయిలో ప్రజల్లో చర్చించడం ద్వారా బిఆర్‌ఎస్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లేలా చేసింది. దాని ఫలితమే బిఆర్‌ఎస్ ఓట్ షేరింగ్ పడిపోవడానికి కారణమైంది. పాలకులు ప్రజా అభీష్టం మేరకు పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియంతృత్వ పోకడలను ప్రజలు సహించరని మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నేటి పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.ఎన్నికల ఫలితాల ద్వారానైనా రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా కులాలు పని చేయడానికి రాజకీయంగా లబ్ధికి మతాలను వాడుకోకూడదని వారికి అర్థం కావాలి. అధికార, అర్థబలాలే కాకుండా ప్రజాబలం ఉంటేనే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మనగడ సాధ్యమవుతుం ది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా పాలకులు నిర్ణయాలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కార్మికుల కర్షకుల సంక్షేమానికి పాటుపడుతూ, మహిళా సాధికారత సాధిస్తూ, భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

# ఈ తీర్పు చరిత్రాత్మకం...



న్యూఢిల్లీ,ఓటుకు ఉన్న శక్తి ఏపాటిదో ఈ ఎన్నికల్లో వెలువడిన తీర్పు మరొకసారి విశదమైంది. ఎత్తులు పైఎత్తులు వేయడంలో రాజకీయ నాయకులను మించినవారు లేరంటారు. కానీ తల ఎగరేసే నేతల తల ఎలా వంచాలో, ఎవరిని, ఎప్పుడు అధికారపీఠంపై నుంచి ఎలా దించాలో ఓటరుకు తెలిసినంతగా మరెవరికీ తెలియదని ఈ ఎన్నికలు మరొకసారి నిరూపించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఓటరు మహాశయుడు వివేచనతో, విచక్షణతో, వివేకంతో ఓటు వేసిన ఇవి. 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' నినాదంతో ఎన్నికల గోదాలోకి దిగిన బిజెపి 300 సీట్లు కూడా దాటలేకపోయిందన్నా, ఆంధ్రప్రదేశ్‌లో 'వై నాట్ 175' అంటూ తొడగొట్టిన వైసిపి 10 సీట్లకే పరిమితమైందన్నా అందుకు స్వయంకృతాపరాధలే కారణం.హడావిడిగా అయోధ్య రామాలయాన్ని నిర్మించి, రాముడి పేరుతో ఓట్లు కొల్లగొట్టాలనుకున్న బిజెపి ఎత్తుగడలు చిత్తయ్యాయి.గత ఎన్నికల్లో 353 సీట్లు గెలుచుకున్న ఎన్‌డిఎ ఈసారి 300 సీట్లు కూడా గెలవలేకపోతున్నారు. అత్యధిక లోక్‌సభ సీట్లు కలిగిన ఉత్తరప్రదేశ్‌లోనూ ఎన్‌డిఎ కూటమి వెనుకంజ వేయడం ప్రజా వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఎన్నికల ఆరంభంలో తలోదారిలో పయనించిన 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు నాలుగోదశ పోలింగ్ నాటికి ఒక్కతాటిపైకి వచ్చాయి. దాని ఫలితమే ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మెజారిటీ సీట్లు సంపాదించుకోవడానికి కారణమని చెప్పుకోవచ్చు. ఎన్‌డిఎతో ప్రస్తుతం 'ఇండియా' కూటమి సీట్ల సంఖ్యలో వెనుకబడినా, 2019 ఎన్నికల్లో 93 సీట్లతో గెలిచింది, ఈసారి భారీ స్థాయిలో పుంజుకున్నదన్న సంగతి అర్థమైంది. ఇక పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.తలపండిన రాజకీయ విశ్లేషకులకు సైతం కొరుకుడు పడని ఎన్నికలుగా కనిపించిన ఆంధ్రప్రదేశ్‌లో ఫలితం ఏకపక్షంగా తేలిపోయిందంటే, ఓటరు ఎంత విజ్ఞతతో ఓటు వేసాడో ఆలోచించుకోవచ్చు. అభివృద్ధి, సంక్షేమం బండికి జోడెడ్లలాంటివనీ, ఏ ఒక్కటి లోపించినా సహించబోమనే పరిశీలన ఓట్ల రూపంలో ప్రజలు విస్పష్టంగా చెప్పారు. సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించి నగదును పంచిపెట్టడమే ఘన కార్యంగా భావించి, కక్ష సాధింపు రాజకీయాలకు చేసిన వైసిపికి జనం చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారు. గత ఎన్నికల్లో ఆ పార్టీ ఎంతటి ఘన విజయం సాధించిందో, అంతకుమించిన పరాజయ పరాభవాన్ని ఈ ఎన్నికల్లో మూటగట్టుకుంది. తనకు పెట్టనికోటలా ఉన్న రాయలసీమతోపాటు అనేక జిల్లాల్లో పార్టీ అడ్రస్ లేకుండా పోయిందంటే ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి మధ్య ఓట్ల బదిలీ నూటికి నూరు శాతం జరిగినట్లు తాజా ఫలితాలు చెబుతున్నాయి.ఘన విజయంలో ప్రధాన పాత్ర పోషించడంతో పాటు పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్న పవన్ కల్యాణ్‌ను 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా అభివర్ణించవచ్చు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కాలూనేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్న బిజెపికి ఈ ఎన్నికలు కలసి వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు దీటుగా బిజెపి సైతం సీట్లను గెలుచుకోవడం, ఏడు నెలల కిందట అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండంకెల సంఖ్యను దాటకపోవడం గమనించవలసిన పరిణామాలు. రాజకీయాలు ఎప్పుడూ ఒకలా ఉండవు. ఆయా కాలమాన పరిస్థితులను బట్టి నేతల గెలుపోటములను ప్రజలు నిర్ణయిస్తారు.ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టే వ్యూహంతో పావులు కదిపే బిజెపికి ఇప్పుడు అవే ప్రాంతీయ పార్టీలపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్‌ను దాటిన ఎన్‌డిఎకు, మ్యాజిక్ ఫిగర్ కు కొన్ని సీట్ల తేడాతో వెనుకబడిన 'ఇండియా' కూటమికి ఇప్పుడు ప్రాంతీయ పార్టీలే దిక్కు. ఒకప్పుడు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పిన చంద్రబాబు మళ్లీ ప్రస్తుతం కీలక పాత్ర పోషించనున్నారు. ఏ పార్టీ అధికార పీఠం అధిష్ఠించినా, అభివృద్ధికి పీట వేస్తేనే కాలాల పాటు పదవిలో ఉంటారనేది చరిత్ర నేర్పిన పాఠం. హద్దులు మీరి ప్రవర్తించిన ఏ పార్టీనీ ప్రజలు క్షమించరనే నగ్నసత్యం ఈ ఎన్నికల్లో మరొకసారి రుజువైంది. అధికార, విపక్ష పార్టీలు తమతమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను చూరగొంటే వారి రాజకీయ భవనాలకు డోకా ఉండదనడంలో సందేహం లేదు.

## ప్రజ్వల్ రేవణ్ణ ఘోర పరాజయం

బెంగళూరు, సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తన సొంత నియోజకవర్గం హసన్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ ఎం పాటిల్ 44,000 ఓట్ల తేడాతో ప్రజ్వల్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయంలో ప్రజ్వల్ ఆధిక్యంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు 44 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1.4 లక్షల మెజారిటీతో హసన్ నుంచి ప్రజ్వల్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఈసారి కర్ణాటకలో బీజేపీతో పొత్తుతో జేడీ(ఎస్) కర్ణాటకలో పోటీ చేసింది.కాగా, ఇటీవల మహిళలపై లైంగిక దౌర్జన్యం, కిడ్నాప్ వంటి ఆరోపణలతో ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్‌కు నిన్న వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ప్రజ్వల్‌ను సిట్ అధికారులు అంబులెన్స్‌లో సోమవారం శివాజినగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోర్టుకు సమర్పించేందుకు అవసరమైన మూడు, నాలుగు రకాల వైద్యపరీక్షలు చేయాలని వైద్యాధికారులను కోరారు. దీంతో మెడికల్ కాలేజీ డీన్, సూపరింటెండెంట్ సమక్షంలోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజ్వల్‌ను కస్టడీకి తీసుకుని మూడు రోజులు గడిచింది. ఏ ప్రశ్న అడిగినా తాను తప్పు చేయలేదని, ఇదంతా రాజకీయ కుట్ర అని, తనను రాజకీయంగా

# ఎపి ప్రజల విస్పష్ట తీర్పు

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 7 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు.నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు.. మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళప్లలె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

# సర్కారు కిరికిరి..

సిరిసిల్ల , 'ఓ ఆసామి, యాజమానికి మధ్య భేదాభిప్రాయాలున్నాయి. ఈ రకమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆసామి ఖాతాలో బకాయిలను జమ చేసింది. దీంతో వారిద్దరి మధ్య కొత్త పంచాయితీ మొదలైంది. లెక్కలు చేసుకుందాం.. ముందు పడిన డబ్బు పట్టుకురా అని యజమాని ఆదేశిస్తే.. ముందు లెక్కలు చేసి చెప్తేనే డబ్బు పట్టుకుంటా.. లేకుంటే ఇచ్చేది లేదని ఆసామి తెగేసి చెప్పాడు.. ఇలా ఇద్దరి మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కిరికిరి పెట్టింది.'ఇప్పటిదాకా సాఫీగా సాగిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో కాంగ్రెస్ ప్రభుత్వం చిచ్చురాజేసింది. నిన్నమొన్నటిదాకా ఇటు యజమానులు, ఆసాములకు ఇబ్బంది లేకుండా ఉన్న మార్చి ఇరువర్గాల మధ్య కొత్త పంచాయితీ తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేసరికి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడం, కొత్త ఉత్తర్వులు లేకపోవడంతో కారా?నాలు మూతపడ్డాయి.ఆరు నెలలుగా వస్త్ర పరిశ్రమలోని నేతకార్మికులు, అనుబంధకార్మికులకు పనిలేకుండా పోయింది. ఈ దుస్థితిలో ఆరుగురు నేత కార్మికులు బలవన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీఆర్‌ఎస్, కార్మిక సంఘాల ఆందోళనతో ప్రభుత్వం దిగివచ్చి ఒకసారి రూ.50 కోట్లు, ఎంపీ ఎన్నికల ముందు మరో రూ.100 కోట్ల బకాయిలు విడుదల చేసింది. పలు ప్రభుత్వ యూనిఫాం ఆర్డర్లు ఇచ్చింది. ఇప్పటిదాకా బాగానే ఉన్నా ఆసాముల ఖాతాల్లో బకాయిలు జమ చేయడంతో యజమానులకు, ఆసాములకు మధ్య వివాదం మొదలైంది.

గతంలో యజమానుల ఖాతాల్లో జమ

సిరిసిల్లలో సుమారు 30 మంది యాజమానులు, 1700 మందికిపైగా ఆసాములున్నారు. గతంలో యజమానులకు నేరుగా నగదు చేరేది. దీంతో ఎలాంటి సమస్య లేకుండా యజమానులు, అసాముల సమన్వయంతో వస్త్రపరిశ్రమ నడిచింది. ప్రస్తుత ప్రభుత్వం ఆసాముల ఖాతాల్లో జమచేయడంతో ఇరువర్గాల మధ్య పంచాయితీలు మొదలయ్యాయి. కొన్ని అసాములు తమ ఖాతాలో జమైన డబ్బు యజమానులకు ఇవ్వకపోగా కొన్ని మెలికలు పెడుతున్నారు. దీంతో కొత్త సమస్యలు వచ్చి యజమానులు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని పంచాయితీలు ఠాణా వరకు వెళ్లినట్లు సమాచారం.

అగ్రనేత



# అంబానీని మించిన సంపద

న్యూఢిల్లీ,ఆసియాలో అత్యంత కుబేరుడిగా మరోసార అదానీ గ్రూపు సంస్థల అధిపతి గౌతం అదానీ నిలిచారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీని వెనక్కి నెట్టి ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా గౌతం అదానీ నిలిచారు. శనివారం నాటికి అదానీ 111 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆసియాలో కెల్లా అత్యంత ధనవంతులైన వారి జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు, అంబానీ సంపద 109 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం.దాదాపు ఐదు నెలల తర్వాత అదానీ... అంబానీని అధిగమించారు. అంబానీ ప్రస్తుతం %వి%109 బిలియన్ల నికర విలువతో 12వ స్థానంలో ఉన్నారు. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ %వి%5.45 బిలియన్ల నికర విలువను కలపగా ఆయన సందప 111 బిలియన్ డాలర్లకు చేరింది. ఇక, అంబానీ %వి%76.2 మిలియన్ల లాభం పొందినట్టు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. గడిచిన ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే.. అదానీ 26.8 బిలియన్ల నికర లాభాన్ని సంపాయించారు.జనవరి 2023లో హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ వాల్యుయేషన్‌లో క్రాష్ కారణంగా RIL చైర్మన్ అంబానీ ఆయనను అధిగమించారు. గ్రూప్ స్టాక్స్‌లో ఇటీవల జరిగిన ర్యాలీ కారణంగా అదానీ ఆసియాలో అత్యంత సంపన్న ర్యాంక్‌ను తిరిగి పొందారు. మే 31న, అన్ని అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. తరువాతి దశాబ్దంలో $90 బిలియన్ల మూలధన వ్యయంతో సహా గ్రూప్ దూకుడు, విస్తరణ ప్రణాళికలను హైలైట్ చేస్తూ జెఫరీస్ చేసిన నివేదికలో రోజులో 14 శాతం పెరిగినట్టు పేర్కొన్నారు.అదానీ గ్రూప్ స్టాక్స్ పెట్టుబడిదారుల సంపదలో రూ. 1.23 లక్షల కోట్ల వరకు పెరిగినట్టు తాజా నివేదిక వెల్లడించింది. ఇంట్రాడే ప్రాతిపదికన వాటి మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 17.94 లక్షల కోట్లకు చేరుకుంది. ముగింపు సమయానికి మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.84,064 కోట్లతో రూ.17.51 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది.హిండెన్‌బర్గ్ నివేదికలోని ఆరోపణలపై విచారణకు ఒక ప్యానెల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత 2023 క్యాలెండర్ ఇయర్ అదానీ గ్రూప్‌కు చాలా సవాలుగా ఉంది. 110 బిలియన్ల విలువతో ప్రపంచంలోనే మూడవ అత్యంత సంపన్న వ్యక్తి అయిన అదానీ, నివేదిక రాకముందే గ్రూప్ షేర్లు అమ్ముడయిన తర్వాత అతని సంపద 34 శాతం పెరిగింది.తర్వాత అదానీ గ్రూప్‌పై దర్యాప్తును ముగించాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇకపై విచారణలు అవసరం లేదని పేర్కొంది. గత వారం, అదానీ గ్రూప్ భవిష్యత్తు గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. “ముందుకు వెళ్లే మార్గం అసాధారణమైన అవకాశాలతో సుగమం చేయబడింది. అదానీ గ్రూప్ గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉందని నేను మీకు చెబుతున్నానుఅన్నారు.తాజా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రస్తుతం $207 బిలియన్ల నికర విలువతో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడుగా నిలిచారు. ఆ తర్వాత ఎలోన్ మస్క్, సెఫ్ బెజోస్ మొత్తం సంపదతో వరుసగా $203 బిలియన్, %వి%199 బిలియన్లు కలిగి ఉన్నారు.

# కొత్త జాతీయ విద్యా విధానం..

హైదరాబాద్,ఇప్పటివరకు పిల్లలను మూడేళ్లు నిండితేనే పాఠశాలల్లో చేర్పిస్తున్నారు భారతీయులు. వారి అల్లరి భరించలేకనో.. త్వరంగా జీవితంలో కుదురుకుంటారనో.. మరో కారణంగానో మూడేళ్లు దాటగానే అక్షరాభ్యాసం చేయించి బడికి తోలుతున్నారు. కానీ, మొన్నటివరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఐదేళ్లు నిండితేనే స్కూల్ కు పంపాలి. ఇకమీదట మాత్రం ఆరేళ్లు పూర్తయితే స్కూల్ బ్యాగ్ భుజాన వేయాలి. కొత్త జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ఇదే చెబుతోంది. దీంతో ఈ విధానం తీవ్ర చర్చనీయాంశం అయింది. ఎంతవరకు సమంజసం అనే చర్చ మొదలవుతోంది.

నాలుగేళ్ల కిందటే..

కొత్త జాతీయ విద్యా విధానాన్ని 2020లో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది. విజ్ఞానం ఆధారిత ప్రపంచంలో అందరికీ నాణ్యమైన విద్య అందించి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలనేది దీని ఉద్దేశం. ఇంతకుముందు జాతీయ విద్యా విధానం 1986లో ప్రకటించారు. 1992లో దానికి సవరణ చేశారు. ఇవేవీ ఆశించిన ప్రయోజనాలు అందించలేదంటూ కొత్త పాలసీని తెచ్చారు.

10 ప్లస్ 2 కాదు.. నాలుగు దశలు..

ఇప్పటివరకు భారత విద్యా విధానంలో 10ం2 పద్ధతి అమల్లో ఉంది. అంటే పదో తరతి ఆ తర్వాత ఇంటర్. కొత్త విద్యా విధానం మాత్రం 5ం3ం3ం4ను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. తొలి అయిదేళ్లు పటిష్ఠమైన పునాది. తర్వాత మూడేళ్లు సన్నాహక, మాధ్యమిక దశలు. చివరి నాలుగేళ్లు సెకండరీ దశలో విద్యాభ్యాసం సాగుతుంది.కాగా, గతంలో కంటే ఇప్పుడు నేర్చుకోవడం సులభమైంది. ప్రభుత్వ ప్రమేయం లేని పాఠశాల పూర్వ దశలోనే పిల్లలు చాలా అంశాలు నేర్చుకుంటున్నారు. దీనికి మూడేళ్లు అక్కర్లేదు. దీంతో తల్లిదండ్రులు పిల్లలను ఐదేళ్లు రాకముందే స్కూళ్లలో చేరుస్తున్నారు. ప్రి స్కూల్ ను రెండు లేదా రెండున్నరేళ్లలోనే పూర్తిచేయిస్తున్నారు.విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం.. ఆరేళ్ల నుంచి 14 ఏళ్ల వయసు చిన్నారులందరికీ ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలి. కానీ, ఇప్పటికీ అయిదేళ్లు నిండిన పిల్లలనే ఒకటో తరగతిలో చేర్చుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో బాలలకు ఆరేళ్లు నిండిన తరవాతే ఒకటో తరగతిలో చేర్పించాలనే ప్రభుత్వ ఆదేశం శాస్త్రీయంగా, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా లేదు. అయిదేళ్ల వయసులో చదువుకు అడ్డుపడేదేమీ లేదు. పిల్లలు తమ చుట్టూ ఉన్నదాన్ని గమనించి పరిజ్ఞానం సంపాదించగలరు. కొన్ని సార్లు వారి ఊహా చాతుర్యం పెద్దలను సైతం ఆశ్చర్యపరుస్తుంది. రెండు నుంచి అయిదేళ్ల వయసులో పిల్లలు నర్సరీ స్కూళ్లలో చేరుతున్నారు. తల్లిదండ్రులకు దూరంగా కొత్తవారి మధ్య మసలుతూ లోకజ్ఞానం సంపాదిస్తున్నారు. ఉమ్మడి కుటుంబాలు అదృశ్యమైన ఈ రోజుల్లో భార్యాభర్తలు పట్టణాలు, నగరాల్లో వృత్తి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఇదివరకటిలా పిల్లలను చూసుకోవడానికి పెద్దలు అందుబాటులో ఉండటం లేదు. లేటు వయసు వివాహాలతో తాము విరమణ పొందే లోపే పిల్లలను ఒక దారిలో పెట్టాలని తల్లిదండ్రులు తొందరపడుతున్నారు. కాబట్టి వీరికి ప్రతి సంవత్సరమూ విలువైనదే. అందుకే ఒకటో తరగతి ప్రవేశానికి ఆరేళ్ల వయోపరిమితి విధించడం సరికాదనే భావన వ్యక్తం అవుతోంది.

# పెరిగిన మలేరియా కేసులు

పాడేరు (అల్లూరి జిల్లా) : మన్యంలో గత ఏడాది కంటే ఈ ఏడాది జ్వరపీడితుల సంఖ్య ఎక్కువగా ఉంది. గత ఏడాది జనవరి ఒకటి నుంచి జూన్ రెండు మధ్య 2,90,658 మంది జ్వరాల బారినపడగా, వారిలో 624 మందికి మలేరియా నిర్ధారణ అయింది. ఈ ఏడాది అదే సమయంలో జ్వరాల బారినపడ్డ 3,02,760 మందిలో 906 మందికి మలేరియా నిర్ధారణ అయింది. ‘మన్యంలో ఘంటికలు’ శీర్షికన ‘ప్రజాశక్తి’ ప్రధాన సంచికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అల్లూరి జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్.ప్రసాద్ స్పందించి ఇచ్చిన ప్రకటనలో ఈ వివరాలు ఉన్నాయి. దీనినిబట్టి గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మలేరియా పాజిటివ్ కేసులు 39.71 శాతం పెరిగినట్లు నిర్ధారణ. జ్వరాల అదుపునకు చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.ఈ ఏడాది జూన్ రెండు నాటికి నిర్ధారణ అయిన 906 మలేరియా కేసులకు చికిత్స అందించడంతోపాటు బాధితుల ఇంట్లోని, వారి ఇంటి చుట్టుపక్కల ఇళ్లల్లోని వారి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఎన్‌డిఎ హ్యాట్రిక్...



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఏకైక అతిపెద్ద పార్టీ బిపి అవతరించేలా ప్రభుత్వాన్ని సొంతంగా ఏర్పాటు చేయగలిగింది. కాగా..ప్రతిపక్ష ఇండియా కూట మి కూడా బలమైన శక్తిగా ఆవిర్భవించడంతో ప్రభుత్వ ఏర్పాటుపై కొంత అనిశ్చితి ఏర్పడే అవకాశం కనపడుతోంది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై గంటలు గడుస్తున్నప్పటికీ ఎగ్జిట్ పోల్స్ చూపించిన అంచనాలకు వాస్తవ పరిస్థితి మధ్య పొంతన కనిపించడం లేదు. ఏక పార్టీ పాలన ముగిసి మళ్లీ సంకీర్ణ రాజకీయాల శకం ప్రారంభమైనట్లు ఫలితాలు సూచిస్తున్నాయి. 543 మంది సభ్యులతో కూడిన లోక్‌సభలో ప్రభుత్వ ఏర్పాటుకు 272 మందిసభ్యుల బలం అవసరం కాగా బిజెపి 240 స్థానాలకే పరిమితం కాగా ఎన్‌డిఎ బలం దాదాపు 300 ఉండటంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యాబలం సంపాదించుకుంది. మరోపక్కన చూస్తే ప్రతిపక్ష ఇండి యా కూటమి 232 ఉండగా కాంగ్రెస్ పార్టీ సొం తంగా 99 స్థానాలను సొంతం చేసుకుంది. 2019 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ బలం రెట్టింపు పెరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పక్షంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును చేరుకోగలగుతారు. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి బలం తగ్గడం అక్కడ ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ పెరగడం, రాజస్థాన్, హర్యానాలో ఆశించిన ఫలితాలు రాబట్టిన బిజెపి బలం అంచనాలకు గండిపడింది. ప్రభు త్వ ఏర్పాటుపై అధికార, ప్రతిపక్ష కూటములకు చెందిన నేతలు ఎవరి వ్యూహాలకు వారు పదునుపెడుతున్నారు.

కూటముల మధ్య పోటీ లేదు

రెండు కూటముల మధ్య పోటాపోటీ ఏమీ లేదని, భారీ మెజారిటీతో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ చె ప్పారు. దేశ ప్రజలు మోడీ వెంటే ఉన్నారని కూడా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే కాగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మోడీపై విమర్శనాస్త్రాలను సంధి స్తూ తనను తాను అసాధరణ వ్యక్తిగా చిత్రీకరించుకునే మోడీ గద్దె దిగాల్సిన సమయం ఆసన్నమైందని, నైతిక బా ధ్యత వహించి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఇ దే ఈ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన సందేశమని ఆయన వ్యాఖ్యనించారు. కాగా..80 పార్లమెంట్ సీట్లతో రాజకీయంగా కీలక రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ దేశ ప్రజలు ఆశ్చర్యపోయేలా తీర్పు ఇచ్చింది. గత ఎన్నికల్లో 62 స్థానాలను ఒంటిచేత్తో గెలుచుకున్న బిజెపి ఎన్నికల్లో కేవలం 36 సీట్లకే పరిమితం కాగా బిజెపి వ్యతిరేక ఓట్లను సమీకరించుకున్న ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ 34 సీట్లను గెలుచుకున్న తన ప్రస్తుత బలాన్ని అపరిమితంగా పెంచుకుంది.గత ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం 5 సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయం సాధించింది. వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ 1.5 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించి బిజెపికి చెందిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాత్రం అమేథీలో గాంధీ కుటుంబ విధేయుడు, కాంగ్రెస్ అభ్యర్థి కిషోరీలాల్ శర్మ చేతిలో 1.32 లక్షల ఓట్ల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లో తన పార్టీకి అనుకూలంగా హిందూత్వ శక్తులను ఏకీకృతం చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాయ్‌బరేలిలో రాహుల్ గాంధీ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ, కన్నౌజ్‌లో అఖిలేష్ యాదవ్ భారీ మెజారిటీతో వి జయపతాకం ఎగురవేశారు. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గత ఎన్నికల కన్నా ఏడు స్థానాలు అధికంగా 29 స్థానాలు గెలుచుకుని తన సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు రాష్ట్రంలో తిరుగులేదని నిరూపించారు. కాగా గత ఎన్నికలలో 18 సీట్లు గెలుచుకున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో 12 స్థానాలతో సరిపెట్టుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇక మధ్యప్రదేశ్‌లో బిజెపి క్లీన్ స్వీప్ చేసింది.మొత్తం 29 స్థానాలను కమలం పార్టీ కైవసం చేసుకుంది. గుజరాత్‌లో సైతం 26 స్థానాల్లో 25 సీట్లను బిజెపి గెలుచుకోగలిగింది. అయితే ఇతర రాష్ట్రాలలో పరిస్థితి భిన్నంగా ఉంది. బీహార్‌లో బిజెపి 12 స్థానాలు గెలుచుకోగా దాని మిత్రపక్షం నితీష్ కుమార్ అభ్యర్థిని జెడియు 13 స్థానాలు సొంతం చేసుకుంది. ఆర్‌జెడి 4 స్థానాలలో విజయపథకం ఎగురేసింది. రాజస్థాన్‌లో బిజెపికి 14 స్థానాలు, కాంగ్రెస్‌కు 8 స్థానాలు దక్కాయి. గత ఎన్నికలలో మొత్తం అన్ని స్థానాలను బిజెపి గెలుచుకుంది. హర్యానాలో బిజెపి ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయనే చెప్పాలి. గత ఎన్నికల్లో పదికి పది స్థానాలను గెలుచుకున్న బిజెపి ఇప్పుడు కేవలం ఐదుకే పరిమితం కాగా మిగిలిన ఐదు కాంగ్రెస్ ఖాతాల్లో పడింది. మహారాష్ట్రలో మొత్తం 48 సీట్లు ఉండగా గత ఎన్నికలలో 23 సీట్లు గెలుచుకున్న బిజెపి ఇప్పుడు 11 సీట్లకే పరిమితం కాగా దాని మిత్రపక్షమైన శివసేన 7 స్థానాలు దక్కించుకుంది. మరోవైపు కాంగ్రెస్ 12 సీట్లు గెలుచుకోగా శివసేన(యుబిటి) 19, ఎన్‌సిపి(శరద్ పవార్) 7 సీట్లు గెలుచుకున్నారు. ఒడిశాలో బిజెపి గొప్ప విజయాన్ని సొంతం చేసుకుంది. 19 లోక్‌సభ సీట్లలో బిజెపి విజయం సాధించగా బిజూ జనతా దళ్ ఒక స్థానానికే పరిమితమైంది.ఒడిశా అసెంబ్లీ ఎన్నికలలో నవీన్ పట్నాయక్ పాలనకు చరమగీతం పాడిన బిజెపి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే బలాన్ని కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ 16 స్థానాలు గెలుచుకోగా బిజెపి నాలుగు, జనసేన రెండు స్థానాలను గెలుచుకున్నాయి. వైఎస్ఆర్‌సిపి కేవలం నాలుగు సీట్లకే పరిమితమైంది. కర్ణాటకలో కాంగ్రెస్ బలం పెరిగింది. గత ఎన్నికలలో ఒక ఎన్నిక మాత్రమే గెలుచుకున్న కాంగ్రెస్ ప్రస్తుతం 9 స్థానాలు గెలుచుకోగా గతంలో 25 స్థానాలు గెలుచుకున్న బిజెపి ప్రస్తుతం 17కే పరిమితమైంది. కేరళలో బిజెపికి బోణీ కొట్టే అవకాశం లభించింది. త్రిసూర్‌లో సినీనటుడు సురేష్ గోపి గెలుపొందారు. గత ఎన్నికలలో 15 స్థానాలు గెలుపొందిన కాంగ్రెస్ ప్రస్తుతం 14 స్థానాలు దక్కించుకోగా వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ కూడా గెలుపొందారు. తమిళనాడులో అధికార డిఎంకె 22 సీట్లు, దాని మిత్రపక్షం కాగ్రెస్ 9 సీట్లు గెలుచుకుని గతం కన్నా తమ బలాన్ని పెంచుకున్నాయి. మరోవైపు ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపొందింది.

# మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు

న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల ఫలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోదీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది. వీలేతై తగ్గే ఛాన్స్ కూడా ఉంది కానీ.. పెరిగే ఛాన్స్ అయితే లేదు. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ.. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే.. బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జనసేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఎ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోడీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించు కుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.

### బెంగాల్‌లో మమతా బెనర్జి దే హవా

న్యూఢిల్లీ,పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకుపోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా

# మారుతున్న రాజకీయ సమీకరణలు.. మిత్రులు ‘చేయిస్తే బీజేపీకి కష్టకాలమే



హైదరాబాద్,కేంద్రం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీ అనుమతిని ఏనా? లేక కాంగ్రెస్ అనుమతిని ఇండియా కూటమా? అనేది యావత్ భారతావనిని ఉత్కంఠకు గురిచేస్తున్నది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను ఎన్డీయే గెలుచుకున్నప్పటికీ, బీజేపీకి సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సీట్లు రాకపోవడమే కారణం. ఈ పరిణామాలే ఇండియా కూటమిలో ఆశలు రేపుతున్నాయి.ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలు ఒకప్పుడు కాంగ్రెస్ కూటమిలోనివే కావడంతో వేగంగా పావులు కదుపుతోంది. భాగస్వామ్య పక్షాలతో బుధవారం భేటీ కాను న్నట్టు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మీడియాకు తెలిపారు. చర్చల అనంతరం తమ కార్యాచరణపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ పరిణామాలను చూస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం కాంగ్రెస్‌కు లేదని అర్థమవుతోంది.

ఇండియా పావులు

‘మేం (ఇండియా కూటమి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమన్న విశ్వాసంతో ఉన్నాం’ అని కాంగ్రెస్ కీలక నేత పవన్‌ఖేరా చేసిన వ్యాఖ్య రాజకీయ వరాల్లో ఆసక్తి రేపుతోంది. ఎన్డీయేతో ఉన్న పక్షాలు మీతో టచ్‌లో ఉన్నా యా? అని ఢిల్లీలో పవన్‌ఖేరాను మీడి యా ప్రశ్నించగా, ‘తెరవెనుక జరుగుతున్న ప్రతీ సూచన బహిరంగపరచలేం’ అని వ్యాఖ్యానించి అనుమానాలను మరింత బలపరిచారు.ఇండియా ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ ఆ తర్వాత ఎన్డీయేలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు ముందు రోజు ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ చేసిన ప్రకటన ఎన్డీయేలో ప్రకంపనలు రేపుతోంది ‘తన పార్టీని కాపాడుకునేందుకు నితీశ్‌కుమార్’ ఏమైనా చేస్తారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చు’ అని చేసిన వ్యాఖ్యలు, నితీశ్‌కుమార్ ఇండియా కూటమిలోకి తిరిగి వచ్చే అవకాశం లేకపోలేదని చెప్పకనే చెప్పారు.నితీశ్ వెళ్తే ఆయనతోపాటు ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ కూడా ఆ దిశగా ఆలోచించే అవకాశం లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గతంలో కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. మరోవైపు, కేం ద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే టీడీపీ మద్దతు తప్పనిసరి. జేడీయూ, టీడీపీ రెండూ కాంగ్రెస్‌కు పాతమిత్రులే.

నితీశ్‌కుమార్‌కు ఉప ప్రధాని ఎర

బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను తిరిగి ఇండి యా కూటమిలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ కూటమి నేతలు పావులు కదుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నితీశ్‌కుమార్ ఇండియా కూటమిలోకి వస్తే ఆయనకు ఉప ప్రధా ని పోస్టును ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. నితీష్‌తో ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ మంతనాలు సాగిస్తున్నారని సమాచారం. ఇండియా కూటమిలో లేకపోయినా మమత తన మద్దతు ప్రకటించారు.నితీశ్‌కుమార్‌తోపాటు, ఏపీలో 16 సీట్లు గెలిచిన టీడీపీ అధినేత చంద్రబాబును ఇండియా కూటమిలోకి రప్పించేందుకు మమత ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే రంగంలోకి దిగి చంద్రబాబుతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలిసింది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా రంగంలోకి దిగినట్టు సమాచారం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చంద్రబాబుతో డీకే శివకుమార్ సంప్రదింపులు జరుపుతున్నారు.

బాబు చేజారకుండా బీజేపీ యత్నాలు

ప్రభుత్వ ఏర్పాటులో టీ డీపీ మద్దతు కీలకంగా మారడంతో బీజేపీ అప్రమత్తమైంది. చంద్రబాబు తమలోనే ఉన్నా ఆయన ప్రధాని ‘చేజారిపోకుండా మోదీ, అమిత్‌షా స్వయంగా ఫో న్ చేసి మాట్లాడినట్లు తెలిసింది. టీడీపీ విజయానికి శుభాకాంక్షలు తెలిపే సాకుతో పనిలోపనిగా చంద్రబాబుకు ఎన్డీయే కన్వీనర్ పోస్టు ఆఫర్ చేసినట్టు టీడీపీ వర్గాల ద్వారా తెలిసింది.

### ఉరవకొండ సెంటిమెంట్ రివర్స్

అమరావతి, ఏపీ ఎన్నికల ఫలితాలు అనేక రికార్డులును బద్దలు కొట్టింది. ఎన్నో సెంటిమెంట్లను బ్రేక్ చేసింది. తెలుగుదేశం, బీజేపీ గత 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని స్థానాలను ఈ ఎన్నికల్లో గెలుచుకుంది. ప్రధానంగా ఉరవకొండ సెంటిమెంట్‌ను ఈ ఎన్నికలు బ్రేక్ చేశాయి. 1999 నుంచి ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ ఎమ్మెల్యే గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాదనే సెంటిమెంట్ ఉండేది. 1999 ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లారెడ్డిగారి శివరామిరెడ్డి గెలవగా.. ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2004, 2009 ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలవగా గెలుపొందగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. 2014లో వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి గెలవగా ఆ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. 2019లో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలవగా ఏపీలో వైసీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో ఈ ఎన్నికల్లో ఉరవకొండలో ఏ పార్టీ గెలుస్తుందో.. ఆ పార్టీ అధికారంలోకి రాదని అంతా భావించారు. కానీ 25 ఏళ్ల తర్వాత ఆ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలవగా రాష్ట్రంలో మెజార్టీ సీట్లను టీడీపీ గెలుచుకుంది. దీంతో ఉరవకొండ సెంటిమెంట్ బ్రేక్ అయింది.

# 23 ఏళ్ల తర్వాత ఒక్క లోక్‌సభ ఎంపీలేని బీఆర్ఎస్



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27 న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుంచి ఎన్నడూ లేనివిధంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవిచూసింది. 2001 నుంచి 2014 వరకు ఆ పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చవిచూసింది. అయినా ప్రజల ఎన్నడూ ఈసారి ఎన్నికల్లో వలె తిరస్కరించలేదు. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేసిన ఆపార్టీ 6.83 శాతం ఓట్లతో 5 ఎంపీ సీట్లను గెలుచుకున్నది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణపై నాన్చుడు ధోరణిని అవలంబిస్తున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బైటికి వచ్చింది. అప్పటి కాంగ్రెస్ సీనియర్ నేత ఎం. సత్యనారాయణ రావు విసిరిన సవాల్ స్వీకరించిన కేసీఆర్ ఎంపీ పదవి కూడా రాజీనామా చేసి 2 లక్షకు పైగా మెజారిటీతో గెలుపొందారు. మళ్లీ 2008లో మరోసారి రాజీనామా అస్త్రాన్ని సంధించిన కేసీఆర్ ఆ పార్టీ తరఫున ఎన్నికైన 16 మంది ఎమ్మెల్యేలతో 4 గురు ఎంపీలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లారు. 16 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏడింటిని, నాలుగు లోక్‌సభ సెగ్మెంట్లలో రెండు స్థానాలను మాత్రమే బీఆర్ఎస్ నిలబెట్టుకుంది.

### 2009లో రెండు స్థానాలకే పరిమితం

2009లో మహాకూటమితో జతకట్టింది. తరచూ ఉప ఎన్నికలకు వెళ్లడం, మహాకూటమి అజెండాలో తెలంగాణ ప్రధాన అంశం కాకపోవడం వంటి కారణాలతో తొమ్మిది పార్లమెంటు స్థానాలు పోటీ చేసి రెండు పార్లమెంటు స్థానాలను మాత్రమే గెలుచుకున్నది. 2004 నుంచి 2009 వరకు కేసీఆర్ వ్యవహారశైలి కూడా లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపింది. మహబూబ్‌నగర్ నుంచి కేసీఆర్, మెదక్ నుంచి విజయశాంతి గెలుపొందారు. కేసీఆర్ పాలమూరు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

### 2014లో గణనీయంగా 11 సీట్లు గెలుచుకున్నబీఆర్ఎస్

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు ఒంటరిగా పోటీ చేసిన బీఆర్ఎస్ మెజారిటీ స్థానాలను దక్కించుకున్నది. 17 స్థానాలకు పోటీ చేసి 34.94 శాతం ఓట్లతో 11 సీట్లను తన ఖాతాలో వేసుకున్నది. ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేసింది. రెండు జాతీయపార్టీలను కాదని 2014లోనూ కేసీఆర్ నాయకత్వానికే ఓటర్లు జైకొట్టారు. కొత్త రాష్ట్రం కాబట్టి మన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవాలన్నా బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలన్న ఆయన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించారు. 2019లోఅసెంబ్లీ ఎన్నికల్లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన బీఆర్ఎస్‌కు ఓటర్లు 88 స్థానాలు కట్టబెట్టారు. 2014 కంటే ఎక్కవ సీట్లు గెలుచుకుంటామని బీరాలు పలికిన బీఆర్ఎస్ అధినేతకు 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ షాక్ ఇచ్చారు. 41.71 శాతం ఓట్లతో 9 స్థానాలకే పరిమితమైంది. వీటిలో స్వయంగా కేసీఆర్ కూతురు నిజామాబాద్‌లో, బీఆర్ఎస్ పుట్టినప్పటి నుంచి కంచుకోటగా ఉన్న కరీంనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్‌కుమార్‌ను ఓడించారు. కేసీఆర్ ఒంటెద్దు పోకడ దీనికి కారణమనే విమర్శలున్నాయి.2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ నాటికి బీఆర్ఎస్ ప్రభావం మసకబారింది. జహీరాబాద్, చేవెళ్ల, సిట్టింగ్ ఎంపీలు బీజేపీలో చేరిపోయారు. వరంగల్ కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కావ్యకు టికెట్ ఇచ్చినా నిరాకరించారు. బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగినా ఓటమి తప్పదని బీజేపీ లేదా కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం నయమనుకున్నారు. అందుకే చాలామంది అభ్యర్థులు పోటీ చేయడానికి కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొన్నది. అయితే ఎగ్జిట్‌పోల్స్ చెప్పినట్టు బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్న అంచనాలే నిజమయ్యాయి.మొత్తం 17 స్థానాలలో ఖమ్మం, మహబూబాబాద్‌లో మినహా మిగిలిన 15 చోట్ల మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. 2019లో నిజామాబాద్, కరీంనగర్‌లు కోల్పోవడం, తాజాగా 2024 లో కేసీఆర్, హరీశ్ రావులు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలున్న మెదక్ కూడా చేజారడం బీఆర్ఎస్ కోలుకోలేని దెబ్బే. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూతురు కవిత అరెస్టు కావడం వంటి ఆపార్టీని బాగా దెబ్బతీశాయి.బీఆర్ఎస్ గౌరవప్రదమైన ఓటమిని, ఒకటి రెండు సీట్లతో ఆ పార్టీని గట్టెక్కించడానికి కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టినా ఓటర్లు మూడో స్థానానికే పరిమితం చేశారు. దీనికి కారణం కాంగ్రెస్ అడ్డుకోవడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న కాంగ్రెస్ ఆరోపణలను ఓటర్లు విశ్వసించినట్టు కనిపిస్తున్నది. అలాగే కూతురును కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్‌ను బలిపెట్టారన్న వాదన కూడా ఉన్నది. పార్టీ పెట్టినప్పటి నుంచి 23 ఏళ్లలో లోక్‌సభలో ఒక్క ఎంపీ కూడా లేకపోవడం గమనార్హం.లోక్‌సభ 2024 ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూసామని అద్భుతమైన విజయాలతో పాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నమన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవం.ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 2018లో 88 స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశాం. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో 1/3 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ఈరోజు వచ్చిన ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయి అన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్నవిశ్వాసం ఉన్నది ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుందన్నారు.

# యుపిలో చెల్లని బిజెపి...



రామ మందిర నిర్మాణ ప్రతిష్ఠ ఈసారి లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి ఏ కోశానా కలిసిరాలేదు. ప్రత్యేకించి రాముడి జన్మస్థలం అయిన అయోధ్యలో కానీ మొత్తం మీద ఉత్తరప్రదేశ్‌లో కానీ రామాలయ పునఃప్రతిష్ఠ బిజెపికి ఏ విధంగా కూడా కలిసిరాని విషయం అయింది. ఏడాది ఆరంభంలోనే అట్టహాసంగా రామాలయ ఉత్సవం జరగడం తరువాత వచ్చిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ప్రత్యేకించి రామాలయం గురించి ప్రస్తావించడం కోసం పెద్దగా ఏమీ లేకపోవడం వంటి పరిణామాలతో పాటు ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యానాథ్ బుల్‌డోజర్ దూకుడు వైఖరి, ఈ విధంగా ఉండే పలు వర్గాలకు ఎస్‌పి ప్రత్యామ్నాయం, ఈ విధంగా ఉండటం వల్ల పలు వర్గాలకు ఎస్‌పి ప్రత్యామ్నాయం, బిజెపిలో జాతీయ స్థాయిలో ప్రచారం జరగడం కూడా జరిగింది. విశ్లేషకులు తెలిపారు. అయోధ్య రామాలయం నెలకొని ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో కూడా బిజెపి ఓటమి, ఇక్కడ సమాజ్‌వాది పార్టీకి చెందిన అవదేశ్ ప్రసాద్ గెలుపొందడం వంటి పరిణామం కీలకం అయింది.ఈ స్థానంలో హ్యాట్రిక్ సాధించాలని బిజెపి యత్నించింది. హిందూ సాంస్కృతిక వైభవాన్ని తాము అయోధ్య సంకేతంగా చాటి చెప్పామని బిజెపి తమ ఎన్నికల ప్రచార సభలలో ప్రదర్శించారు. ప్రధాని మోడీ ఇటీవలి కాలంలో పలుసార్లు అయోధ్యకు వచ్చి వెళ్లారు. ఈసారి ఎన్నికలలో పెద్ద ఎత్తున బిజెపి ప్రభంజనానికి అయోధ్యలో రామ మందిర నిర్మాణం కీలకం అవుతుందని మోడీ, అమిత్ షా ఇతర పార్టీ విశ్లేషకులు నమ్ముతున్నారు. హిందూ ఓట్ల సమీకరణతో అతి ఎక్కువ సీట్ల యుపిలో సత్తాచాటుకుంటామనే విశ్వాసం అతిశయించిందని ఫలితాలతో స్పష్టం అయింది. యుపి పొరుగున పంజాబ్‌లో రైతుల ఆందోళన కేంద్రానికి బిజెపి ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని నిరంతరం సాగనిచ్చేలా చేసి, వారి డిమాండ్ల పట్ల చిన్నచూపు చూసి మరో ఆవేశం ప్రత్యేకించి పశ్చిమ యుపిలోని రైతాంగంలో చాలాకాలంగా రగులుకుందని, రాజధానిలో జరిగిన రైతుల ధర్నాకు యుపి నుండి పెద్ద సంఖ్యలో రైతులు తరలివెళ్లడం, వారికి సంఘీభావం తెలియచేయడం చాలా కీలకమైనది.అన్నింటికి మించి ఈసారి యుపికే లడ్కే అనే నినాదం అఖిలేష్, రాహుల్ గాంధీల గురించి బలీయంగా దూసుకువెళ్లింది. యుపివాలాల నినాదం ప్రత్యేకించి అట్టడుగు గ్రామీణ ప్రాంతాలకు బలీయంగా విస్తరించిందని, యుపిలోని అసలు సిసలు గ్రామీణ ప్రజలు , తండాలను బాగా తాకిందని, ఈ బిజెపి ఈసారి బిజెపికి దూరం అవుతూ వచ్చిందని, అట్టహాసాల నడుమ తంతుల నేపథ్యంలో అట్టడుగు స్థాయి ప్రజా స్పందన స్థానిక లేదా కేంద్రీయ బిజెపి నాయకత్వం పసికట్టలేదని, పసికట్టినా పట్టించుకోలేదని స్పష్టం చేసింది.

# మెజార్టీలో కొత్త రికార్డులు నమోదు చేసిన లోక్‌సభ ఎన్నికలు



హైదరాబాద్,2024 సార్వత్రిక ఎన్నికలు దేశ లోక్‌సభ ఎన్నికల చరిత్రలో మెజార్టీ విజయాల నమోదులో కొత్త రికార్డు సృష్టించాయి. ఈ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి శంకర్ లల్వాణీ 11 లక్షల 75వేల 092 ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించారు. లాల్వాణీ తర్వాత రెండో స్థానంలో నోటాకు 2లక్షల 18వేల 674ఓట్లు పోలవ్వడం గమనార్హం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇదే లోక్‌సభ ఎన్నికల్లో మరో ఆరుగురు అభ్యర్థులు 5నుంచి 7లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచినట్లుగా సమాచారం. అందులో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఆయన 5లక్షల 59,906ఓట్లతో గెలుపొందారు.కాగా 1952నుంచి మొదలుకుని దేశ లోక్‌సభ ఎన్నికల చరిత్రలో లల్వాణీ సాధించినదే అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. అంతకుముందు వరకు అత్యధిక మెజార్టీ రికార్డు మహారాష్ట్రకు చెందిన ప్రీతమ్ ముండే పేరిట ఉంది. తన తండ్రి దివంగత కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మహారాష్ట్రలోని బీడ్ లోక్‌సభ స్థానానికి 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన కూతురు ప్రీతం ముండే ఈ ఎన్నికల్లో 6,96,321 ఓట్ల ఆధిక్యతతో గెలిచి లోక్‌సభ ఎన్నికల్లో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆమె సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శంకర్ రావు పాటిల్ 2,24,678 ఓట్లు మాత్రమే పొందారు.2004లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ అరమ్‌బాగ్ లోక్ సభ సీటు నుంచి సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అనిల్ బసు 5లక్షల 92,502 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రాజీవ్‌గాంధీ హత్యానంతరం కాంగ్రెస్ మైనార్టీ ప్రభుత్వానికి ప్రధానిగా ఎంపికైన పీవీ నరసింహరావు లోక్‌సభకు ఎన్నిక కావాల్సివున్న నేపథ్యంలో 1991లో నంద్యాల లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 5లక్షల 80వేల 297ఓట్లతో సమీప బీజేపీ ప్రత్యర్థి బంగారు లక్ష్మణ్‌పై గెలుపొందారు. పీవీ కోసం నంద్యాల ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి గెలిచిన కొన్ని రోజులకే తన పదవిని త్యాగం చేశారు. 2014 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా వడదోరా నుంచి పోటీ చేసిన నరేంద్రమోదీ 5లక్షల 70వేల 128ఓట్లతో గెలుపొందారు. అనంతరం తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

### తెలంగాణలో అతి పెద్ద మెజార్టీ రఘువీర్‌రెడ్డిదే

నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి 2024లోక్‌సభ ఎన్నికల్లో 5లక్షల 59వేల 906 ఓట్లతో విజయం సాధించడం ద్వారా ఈ ఎన్నికల్లో ఐదు లక్షలకు పైగా మెజార్టీ సాధించిన ఆరుగురు అభ్యర్థుల్లో ఒకరుగా నిలిచారు. కుందూరుకు 7లక్షల 84వేల 337 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2లక్షల 24వేల 431ఓట్లు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల వారిగా చూస్తే పీవీ నరసింహరావు తర్వాతా అత్యధిక మెజార్టీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన కుందూరు రఘువీర్‌రెడ్డిదే కావడం విశేషం.వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 2011లో కడప పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో 5,45,672 ఓట్ల ఆధిక్యంతో సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డీఎల్ రవీంద్రారెడ్డి మీద గెలుపొందారు. 1989ఎన్నికల్లో రాంవిలాస్ పాశ్వాన్ ఉత్తరప్రదేశ్‌లోని హాజీపూర్ నుంచి జనతా దళ్ అభ్యర్థిగా పోటీ చేసి 5లక్షల 4వేల 448ఓట్లతో మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంకు సంబంధించి నిన్నటిదాక అత్యధిక మెజార్టీ విజేతగా పసునూరి దయాకర్ ఉన్నారు. 2015లో వరంగల్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీఆరెస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 4లక్షల 59వేల 88ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.దయాకర్ రికార్డును చెరిపివేసిన రఘువీర్‌రెడ్డి తెలంగాణ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎంపీగా సరికొత్త రికార్డు సాధించారు. అటు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కూడా రఘువీర్‌రెడ్డినే అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎంపీగా నిలిచారు. అంతకుముందు 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి నుంచి రావి నారాయణరెడ్డి 2లక్షల 22,280ఓట్లతో గెలుపొందారు. ఆ ఎన్నికల్లో దేశ ప్రధాని నెహ్రూ 1,73,929ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, రావి నెహ్రూ కంటే అధిక మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. ఆ రికార్డును కూడా రఘువీర్‌రెడ్డి బద్దలు కొట్టారు.

## రాజకీయాల్లో పడిలేచిన కెరటం

అమరావతి,మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాతో చలన చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టిన పవన్ కళ్యాణ్.. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఎదిగాడు. హిట్ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులను అలరిస్తూనే ఉన్నాడు. అందరి హీరోలకు అభిమానులుంటారు. అన్న మెగా స్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువనేతగా రాజకీయంలో అడుగు పెట్టాడు. రాజకీయంగా అన్నతో విబేధించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్ అనూహ్యంగా జనసేన పార్టీని స్థాపించాడు. అయితే 2014 లో నవ్యాంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్డీయే కూటమికి బేషరత్తుగా తన మద్దతు ప్రకటించాడు. ప్రభుత్వం పని తీరు నచ్చక పోతే నేను ప్రశ్నిస్తా అని అన్న జనసేనాని.. అప్పటి నుంచి అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా తనకు అన్యాయం అన్న విషయంపై, ప్రభుత్వంలో జరిగే అవకతవకలపై తన గళం వినిపిస్తూనే ఉన్నాడు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి వెళ్ళిన పవన్ కళ్యాణ్ ఘోర పరాజయాన్ని పొందాడు. తాను పోటీ చేసిన విశాఖ, భీమవరం నుంచి మాత్రమే కాదు.. ఒక్క రాజోలు నియోజక వర్గం ఎమ్మెల్యే రాపాక మినహా మిగిలిన జనసేన అభ్యర్థులు కూడా ఓటమి పాలయ్యారు. అప్పుడు సర్వత్రా విమర్శలను ఎదుర్కొన్నాడు. వైసిపీ ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీరుపై సునిసిత విమర్శలు చేస్తూ.. ప్రజలు కష్టాల్లో తానున్నాను అంటూ భరోసాగా నిలిచాడు. అన్నదాతలకు మాత్రమే కాదు చేనేత కార్మికులకు.. ఇలా బాధితులకు అండగా నిలిచాడు. తన సొంత డబ్బులకు బాధిత కుటుంబాలకు ఇచ్చి అండగా నిలిచాడు. అంతేకాదు.. ఏపీలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండగా వైసిపీకి చెక్ పె÷-టటె విధంగా రాజకీయ చతురతను చాటుకున్నాడు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలో పరామర్శకు వెళ్లిన పవన్ హటాత్తుగా మీడియా ముందుకు వచ్చి ఎన్నికల్లో టిడిపీ, జనసేన

# ఆమె గెలుపుతో గుజరాత్‌లో బీజేపీ క్లీన్‌స్వీప్‌కు బ్రేక్..

న్యూఢిల్లీ,2024 సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీ క్లీన్‌స్వీప్‌కు బ్రేక్ పడింది. మొత్తం 26 స్థానాలు ఉన్న గుజరాత్‌లో బీజేపీ 25 స్థానాల్లో గెలుపొందింది. మిగిలిన ఒక స్థానాన్ని హస్తం పార్టీ కైవసం చేసుకుంది. దీంతో గుజరాత్‌లో బీజేపీ క్లీన్‌స్వీప్‌కు కాంగ్రెస్ పార్టీ గండికొట్టింది. పదేండ్ల తర్వాత గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది.గుజరాత్‌లోని బనస్కాంత నియోజకవర్గం బీజేపీకి కంచుకోట. 2014, 2019 ఎన్నికల్లోనూ బీజేపీ అఖండ విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ తరపున పోటీ చేసిన జెనిబెన్ నాగాజీ ఠాకూర్ 30,406 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తన సమీప బీజేపీ ప్రత్యర్థి రేఖా చౌదరిని ఠాకూర్ ఓడించారు. దీంతో 2014, 2019 ఎన్నికల మాదిరిగా మూడోసారి మొత్తం 26 స్థానాలను తన ఖాతాలో వేసుకోవాలన్న బీజేపీ లక్ష్యానికి కాంగ్రెస్ పార్టీ గండి కొట్టింది. 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పార్బాత్‌భాయి పటేల్.. తన సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి పార్థీ భాటోల్ మీద 3.68 లక్షల మెజారిటీతో విజయం సాధించారు.

### ఎవరీ జెనిబెన్..?



జెనిబెన్ ఠాకూర్ వావ్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బనస్కాంత నుంచి లోక్‌సభకు పోటీలో నిలబెట్టింది. 2012 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె బీజేపీ చేతిలో ఓడిపోయారు. 2017, 2022 ఎన్నికల్లో వావ్ నియోజకవర్గం నుంచి జెనిబెన్ గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో నాటి గుజరాత్ స్పీకర్‌ను ఓడించడంతో ఆమెను జెయింట్ కిల్లర్‌గా పిలుస్తారు.

# చర్చలు జరుపుతున్నాం..భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు



కర్ణాటక : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నిరాశజనక ఫలితాలు నమోదు చేయడంపై కర్ణాటక డిప్యుటీ సీఎం, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. "తమ నేతలు సమావేశాలు చేస్తారు, భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు" అని అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో శివకుమార్ పలు మాట్లాడారు. "బీజేపీ తనంతట తానుగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. ప్రజలు తీర్పు ఇచ్చిన వారు అంగీకరించాలి. మహారాష్ట్రలో పార్టీలను చీల్చే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారు. భావోద్వేగ రాజకీయాలను తిప్పికొట్టారు. 400 సీట్లు సాధిస్తామన్న బీజేపీ చాలా వెనకబడిపోయింది. మోడీ పాప్యులారిటీ హిందీ బెల్ట్‌లో కూడా తగ్గిందని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయి. తనకు మెజారిటీ రాలేదన్న బీజేపీ అంగీకరించాలి. గత ఎన్నికల్లో 303 సీట్లు గెలుచుకున్న పార్టీ ఈసారి 240 సీట్లకే పరిమితమైంది, ఇక బీజేపీకి ఇతర పార్టీలపై ఆధారపడక తప్పదు" "కాంగ్రెస్ పార్టీ 100 మార్కును సమీపించింది. మా పార్టీపై ప్రజలకు విశ్వాసముంది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, మల్లికార్జున్ ఖర్గే నిరంతర శ్రమ కారణంగా కాంగ్రెస్ పునరుత్తేజితమైంది. ప్రియాంక గాంధీ పాత్ర కూడా కీలకమే. కర్ణాటక ప్రజల పలు సీట్లలో విజయం చేకూర్చారు. మా సీట్ల సంఖ్య 1 నుంచి 9కి చేరింది. అయితే, మేము 14 సీట్లు వస్తాము" అని అన్నారు. ప్రజాకర్షక గ్యారెంటీ థథకాలు ఆశించిన ఫలితం ఇవ్వలేదా అన్న ప్రశ్నకు ఆయన సూచన కిట్టూర్ కర్ణాటక, బెంగళూరులో ఆశించిన ఫలితాలు రాబట్టాయి. "ఓల్డ్ మైసూరు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అసెంబ్లీ ఫలితాలతో వెనుదిరిగింది. కానీ సుదీర్ఘకాలంగా అక్కడ ఇదే ట్రెండ్ ఏర్పడింది. ఎస్ఎమ్ కృష్ణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఇదే తీరు కనిపించింది. చూస్తుంటే.. కర్ణాటకలో రాజకీయాల తీరు ఇలాగే అనిపిస్తోంది" అని డీకే శివకుమార్ అన్నారు.

## 9న సిఎంగా చంద్రబాబు ప్రమాణం

అమరావతి, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కనీ వినీ ఎరుగని విజయం సాధించడంతో చంద్రబాబు ప్రమాణస్వీకారం అంశంపై చర్చలు మొదలయ్యాయి. ఈ నెల తొమ్మిదో తేదీన అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. వైసీపీ గెలుస్తుందని తొమ్మిదో తేదీన విశాఖలో జగన్ ప్రమణస్వీకారం చేస్తారని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. అయితే టీడీపీ గెలుస్తుందని.. చంద్రబాబు అమరావతిలోనే ప్రమాణం చేస్తారని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు అనూహ్యమైన విజయం సాధించడంతో అమరావతిలో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయనున్నారు. 9న ఆయన సిఎంగా ప్రమాణం చేయను న్నారు. ఈ క్రమంలో రాత్రికి పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు చర్చలు జరుపనున్నారు. ఇదిలావుంటే ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. విజయం దిశగా కూటమి అభ్యర్థులు దూసుకెళ్తు న్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తెదేపా కార్యాలయానికి కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో సందడి నెలకొంది. అదేవిధంగా విశాఖ, మంగళగిరిలోని తెదేపా కార్యాలయాల వద్ద పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

# జనం కోసం కష్టపడ్డ జగన్‌ని గౌరవించకపోవడం భాదాకరం

కాకినాడ: జనం కోసం కష్టపడ్డ జగన్‌ని గౌరవించకపోవడం బాధాకరమని, తన రాజకీయ ప్రయాణం జగన్ తోనే కొనసాగుతుందని ముద్రగడ పద్మనాభం తెలిపారు. కిర్లంపూడిలో తన నివాసంలో మీడియా సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాది మందికి సంక్షేమ పథకాలు, పేదవారికి అమలు చేసి ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని సాహసం చేసారు, కానీ ప్రజలు ఎందుకు రిసీవ్ చేసుకోలేదు అన్నది నాకు పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. అయినా నాయకులు గెలిచినందుకు వారందరికీ కూటమి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. గతంలో పవన్ కళ్యాణ్ గురించి ఒక సవాల్ విసిరానని, పిఠాపురంలో ఓడించి పంపుతాం ఓడించకపోతే నా పేరు పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని చెప్పానని గుర్తుచేశారు. తాను ఓటమి చెందాను అన్న మాట ప్రకారం తన పేరు పద్మనాభ రెడ్డి గా మార్చమని అప్లికేషన్ పెట్టుకుంటున్నాను. నా పేరు పద్మనాభ రెడ్డి గా మార్చమని గెజిట్ పబ్లికేషన్ కోసం పేపర్లు రెడీ చేశాను. సవాలులో నేను ఓడిపోయాను కాబట్టి నా పేరు



మార్చుకోవడానికి సిద్ధమవుతున్నాను. , జనం కోసం కష్టపడ్డ జగన్‌ని గౌరవించకపోవడం బాధాకరమని, నా రాజకీయ ప్రయాణం జగన్‌తోనే కొనసాగుతుందని చెప్పారు. జగన్ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఎందుకు ఆదరించలేదో తెలియడం లేదంటూ జరిగింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com